## ఎందుకని? ఎందుకని? ఎందుకని?

**– మూలం : కె.కె. కృష్ణ కుమార్, అనువాదం: దేవి**

ఎందుకని ఎందుకని?
ఎందుకనెందు కనెందుకని?
వానల్లో హరివిల్లు ఎందుకని?
చుక్కల్లో మిలమిల ఎందుకని? ॥ ఎందుకని ॥

మల్లెలు తెల్లటి తెలుపెందుకు?
మందారం ఎర్రటి ఎరుపెందుకు?
మిణుగురు పురుగుల రెక్కల్లోన
వెలుగుల దీపం ఎందకని? ॥ ఎందుకని ॥

గువ్వలు కాకులు ఎగిరినట్టు
పిల్లి ఎగరదు ఎందుకని
చక్కని చిలుకల, చిట్టి ఉడతల
ముద్దు మచ్చట్ల కేరింతలు
జాంపండుకు లేవెందుకని ॥ ఎందుకని ॥

పచ్చటి కొండల్లో చెట్లన్ని
నరకుతున్నారు ఎందుకని?
నవ్వులు రువ్వే చిన్నికన్నుల్లో
కన్నీళ్లు చిమ్మేను ఎందుకని? ॥ ఎందుకని ॥

రాము బుజ్జీ అమ్మతోపాటు
ఆడుక్కుతింటున్నారు ఎందుకని?
అన్నం మందులు కావాల్సుండగా
బాంబులు చేస్తున్నారెందుకని?
కులాల పేరిట మతాల పేరిట
కొట్టుకు చస్తున్నారెందుకని? ॥ ఎందుకని ॥

పస్తులు ఎందుకని?
పేదరికం ఎందుకని?
అజ్ఞానం ఎందుకని?
ఎందుకనెందుకని అంటూ
ఇదే సయం ప్రశ్నించడానికి
ఎక్కడెక్కడ దౌర్జన్యం చెలరేగుతుందో
అక్కడక్కడ భయం లేకుండా బెదురులేకుండా
తలెత్తి గొంతెత్తి సూటిగా ప్రశ్నించు
ఎందుకని? ఎందుకని? ఎందుకని?